విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

చర్చకు రావాల్సిన అవసరంనాకు లేదు:మాజీ మంత్రి నారాయణ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు నగరం 6వడివిజన్ స్టోన్ హౌస్‌పేట తదితర ప్రాంతాల్లో మాజీ మంత్రి, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి పొంగూరు నారాయణ, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డిలు పర్యటించారు. ఈ సందర్భంగానారాయణ.డివిజన్‌లోని షాపులు, ఇంటింటికి తిరిగి ప్రజల్ని ఎంతో ఆప్యాయంగా పలకరిస్తూ. 2024లో టీడీపీ గెలుపుకు సహకరించాలని కోరారు. అనంతరం నారాయణ మీడియాతో మాట్లాడారు. ఏ డివిజన్‌లో పర్యటించినా...ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తోందని ఆనందం వ్యక్తం చేశారు. వైసిపి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలతో రాజకీయం చేస్తుందని ఆరోపించారు. చంద్రబాబును అన్యాయంగా అరెస్ట్ చేయడం హేయమైన చర్య అన్నారు. వైసిపి నేతలు కావాలని డిబేట్లో రండి చాలెంజ్లువిసురుతున్నారని.డిబేట్లకు రావలసిన అవసరం నాకు లేదని స్పష్టం చేశారు. ఎందుకంటే నెల్లూరును అభివృద్ధిని చేసిందినేనని తేల్చిచెప్పారు.

మేకపాటి గౌతమ్ రెడ్డి కాంస్య విగ్రహ ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి కాకాణి

విశాలాంధ్రబ్యూరో నెల్లూరు:దివంగత మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి జయంతి సందర్భంగా నెల్లూరు నగరంలోని డైకాస్ రోడ్డు సెంటర్లో ఆయన కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నారు. నవంబర్ రెండవ తేదీ విగ్రహ ఆవిష్కరణ సందర్భంగా అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి మాజీ పార్లమెంటు సభ్యులు మేకపాటి రాజమోహన్ రెడ్డి తదితరులు ఆదివారం రాత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ సిబ్బందికి పలు సూచనలు జారీచేశారు.

అదానీ వరల్డ్ స్కూల్‌లో ఘనంగా ముగిసిన సీబీఎస్ఈ క్లస్టర్ -7 అథ్లెటిక్స్ పోటీలు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : కృష్ణపట్నం అదాని స్కూల్‌లో 2023-24 సంవత్సరం కి గాను %జదీూజు% క్లస్టర్స్ -7 అథ్లెటిక్స్ పోటీలు విజయవంతంగా ముగిసాయి. ఈనెల 26 వ తేదీన మొదలైన ఈ పోటీలు 29వ తారీఖు వరకు నిర్వహించారు. సోమవారం స్కూల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో అదానీ వరల్డ్ స్కూల్ ప్రిన్సిపల్ సత్యనారాయణ సిరియాల విజేతలకు బహుమతులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుత నాలుగు రోజుల పాటు నిర్వహించిన అథ్లెటిక్ పోటీలలో ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలోని సుమారు 79 పాఠశాలల నుంచి 800 మందికి పైగా విద్యార్థులు వారి కోచ్‌లతో పాల్గొన్నారనీ తెలియజేశారు. ఈ అథ్లెటిక్స్ లో భాగంగా విజేతలకు వారికి బహుమతులతో పాటు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కట్టువపల్లి ముద్దుబిడ్డ సేవలు అభినందనీయం -సేవే లక్ష్యంగా పయనం

విశాలాంధ్ర -మనుబోలు : మనుబోలు మండలం లోని కట్టువపల్లి గ్రామ ముద్దుబిడ్డ గుండాల ఆదినారాయణ చేగువేరా ఫౌండేషన్స్ స్థాపించి తమ సేవలను విస్తృతం చేస్తున్నారు. వైసిపి యువనేతగా కట్టుపల్లి గ్రామంలో తమదైన శైలిలో దూసుకు వెళుతున్నారు. ఎక్కడ కష్టం వస్తే అక్కడ వాలి తమ వంతు చేయూతను అందిస్తున్నారు .ముఖ్యంగా చేగువేరా ఫౌండేషన్ ద్వారా ఆయన చేసిన సేవా కార్యక్రమాలు అందరికీ ఆదర్శంగా నిలిచాయి. కట్టువపల్లి లోనే కాకుండా చుట్టుపక్కల గ్రామాల్లో తమ సేవలను అందిస్తూ తమకంటూ ప్రత్యేక స్థానం ప్రజల గుండెల్లో సంపాదించుకున్నారు. అంతే కాకుండా గుండాల ఆదినారాయణ పేరుతో సూరన్న సైన్యం ఏర్పాటు చేసి పేదలకు అండగా నిలుస్తూ వస్తున్నారు. ఇటు రాజకీయాల్లో రాణిస్తూ అటు సేవా కార్యక్రమాల్లో ముందుకు దూసుకు వెళ్తూ ప్రజల గుండెల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించు కుంటున్నారు. జిల్లాలో ఎక్కడ లేని విధంగా పేదల కొండంతండగా నిలుస్తున్న చేగువేరా ఫౌండేషన్ అధినేత గుండాల ఆదినారాయణ మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని ఆకాంక్షిస్తూ పెళ్లిరోజు శుభాకాంక్షలు చెబుదాం.

ఘనంగా రాష్ట్రీయ ఎక్తాదివాస్ నిర్వహణ- ప్రిన్సిపాల్

విశాలాంధ్ర-రాపురు:రాపూరు లోని శ్రీ వేంకటేశ్వరపశువైద్య విశ్వవిద్యాలయం పశుసంవర్ధక పాల్ టెక్నికల్ కళాశాలలోఎన్ఎస్ఎస్ కార్యక్రమములో బాగంగా సోమవారం రాష్ట్రీయ ఎక్తా దీవాస్ నునిర్వహించడం జరిగిందని వెటనరి పాల్ టెక్నికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఇందిరా తెలియజెసారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సర్దార్ వల్లభాయి పటేల్ జన్మదిన నం దర్భంగా దేశాన్ని సమైక్యంగా ఉంచేందుకు ప్రతిఒక్కరు పాటు పడాలని మరియు అందరిని కలుపుకొంటూ దేశం ఉన్నతికి ప్రతిజ్ఞ చేసి సమైక్యంగా అందరూ మానవ హారాన్ని ఎన్ఎస్ ఎస్ వాలంటీర్లయిన విద్యార్థులచే ప్రతిజ్ఞ చెయించడం జరిగిందని ప్రిన్సిపాల్ ఇందిరా తెలియ జెసారు,ఈ కార్యక్రమములో ప్రిన్స్ పాల్ డాక్టర్ ఇందిరా,ఉ పాధ్యాయులు డాక్టర్ శ్రీహరి, విశాలి,చంద్రశేఖర్,రమణయ్య,శివ,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములను, సొమ్మును దోచుకున్న మీరే 420

- ఎమ్మెల్యేపై గుండ్లపల్లి భరత్ కుమార్ తీవ్ర విమర్శ

విశాలాంధ్ర - కావలి : ప్రభుత్వ భూములను, ప్రభుత్వ సొమ్మును దోచుకున్న కావలి ఎమ్మెల్యే 420 అని నేను కాదని, నేను ఒక సిద్ధాంతంతో ఒకే పార్టీలో పనిచేస్తున్నానని మీలా మూడు పార్టీలు మారలేదని బిజెపి జిల్లా మాజీ అధ్యక్షుడు గుండ్లపల్లి భరత్ కుమార్ ఆరోపించారు. సోమవారం విలేఖరుల ఆయన మాట్లాడుతూ గతంలో ఎమ్మెల్యే గా తెలుగుదేశం కు 50 కోట్లకు అమ్ముడుపోబోతే సుకుమార్ రెడ్డి ఆపింది వాస్తవం కాదా? అని అన్నారు. ఆర్టీసీ డ్రైవర్ పై దాడి కేసులో ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి బిజెపి, టీడీపీ, జనసేన పై ఆరోపణలు చేస్తూ 420 అంటూ నన్ను అసభ్యంగా మాట్లాడటం సరికాదన్నారు. నిన్న ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి స్క్రీన్ లో చూపించిన వారు కొందరు ఈ నేరంలో లేరన్నారు. రాజకీయ బిక్ష పెట్టిన మెగా ప్యామిలి పై ఆరోపణలు సరికాదన్నారు. నేను ఎప్పుడూ టీడీపీ కి అమ్ముడు పోలేదని, నేను చిన్నప్పటి నుంచి ఒకే పార్టీ ఒకే సిద్ధాంతం బిజెపి తోనే ఉన్నానని, నీవే ప్రజారాజ్యం, నుంచి వైఎస్సార్ సిపి, తదితర పార్టీలు మారిందన్నారు. ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి అవినీతిపరుడో కాదో కావలి ప్రజలను అడిగితే చెప్తారన్నారు. ఆయనకు దోచుకోవటం, దాచుకోవటమే పని అన్నారు. ఆయన ఉండే ఇంటి స్థలంలో కూడా కోట్ల రూపాయలు విలువ చేసే ప్రభుత్వ స్థలం ఉందన్నారు. రౌడియింజం చేసే వారు, గ్రావెల్ మాఫియా చేసేవారు ఆయనతోనే పెట్టుకొని నీతి మాటలు చెప్పటం సరికాదన్నారు. సుకుమార్ రెడ్డిని అడ్డంపెట్టుకుని కోట్లరూపాయలు దోచుకోని అవి ఎక్కడ బయట పడతాయో అని సుకుమార్ రెడ్డిని బయటకు పంపింది వాస్తవం కాదా? అన్నారు. రాబోయే ఎన్నికల్లో కావలి ప్రజలు నీకు బుద్ధి చెప్తారని ఆయన తెలిపారు.

జగనన్న ఆరోగ్య సురక్షలో ఎమ్మెల్యే

విశాలాంధ్ర - కావలి : పట్టణంలోని 35, 36, 38 వార్డులకు సంబంధించి వైకుంఠపురం మున్సిపల్ హైస్కూల్ నందు సోమవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. విచ్చేసిన వార్డు ప్రజలతో సరదాగా మాట్లాడారు. అందరి ఆరోగ్యం కోసం ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

దళిత గిరిజన మహిళలకు భూమి కొనుగోలు పథకాన్ని అమలు చేయాలి

కలెక్టరేట్ ఎదుట ధర్నాలో దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు మల్లి డిమాండ్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : దళిత గిరిజన మహిళలకు భూమి కొనుగోలు పథకాన్నిఅమలుచేయాలని,ప్రభుత్వ భూమిలో అక్రమంగా 1000 ఎకరాల్లో గ్రావెల్ ఎత్తిన మహేష్ నాయుడును అరెస్టు చేయాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి పేర్కొన్నారు. సోమవారంనెల్లూరులోని కలెక్టర్ కార్యాలయంవద్ద ధర్నా నిర్వహించి కలెక్టర్‌కు వినతి పత్రం అందచేసారు. నెల్లూరు జిల్లాలోని కావలి డివిజన్లో ప్రభుత్వ భూములు విస్తారంగా ఉన్నాయి.ప్రభుత్వ భూములను భూమిలేని నిరుపేద దళిత గిరిజనులకు గతంలో రాజశేఖర్ రెడ్డి 5వ విడత˘భూపంపిణీకి సిద్ధంగా పెట్టిన వెయ్యి ఎకరాల భూముల్లో అక్రమంగా మహేష్ నాయుడు గ్రావెల్ ఎత్తి కోట్ల రూపాయలు సంపాదించుకున్నారని తెలపారు.అది అధికార పార్టీ అండతోనే జరిగిందని, తాళ్ళపాళెం దగ్గర భూమి కొనుగోలు పథకం క్రింద 60 మంది లబ్ధిదారులను తయారు చేసి ఆఫీసుల చుట్టూ తిప్పి అనేక డాక్యుమెంట్లు చూపిస్తూ ఆ పథకాన్ని ఎత్తివేశారని తెలిపారు. తక్షణమే ఆ పథకాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కె.కె. గుంటలో 150 ఎకరాలు, దామవరంలో 50ఎకరాలు, తిప్ప పెట్రోలు బంకు వెనుక 50 ఎకరాలు, తిప్పి పోలీసు స్టేషన్ ఎదురుగా ఉన్న 50 ఎకరాలు, తిప్ప స్కూలు ఆవరణలో ఉన్న 40 ఎకరాలు, ఆములూరులో 250 ఎకరాలు, గ్రద్దగుంటలో 25 ఎకరాలు, రుద్రకోటలో 150 ఎకరాలు మొత్తం కావలి డివిజన్లో 1000 ఎకరాలు పేదలకు భూ పంపిణికి కేటాయించిన భూమిని సర్వనాశనం చేసి 70 అడుగులు లోతుకు తీసి భూములు పనికి రాకుండా చేశారని తెలిపారు. ఇప్పటికైనా ఈ రెండు నెలల లోపు అయినా భూమి కొనుగోలు పథకాన్ని చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన విధంగా ప్రభుత్వం భూమిలేని నిరుపేదలైన దళిత గిరిజన మహిళలకు భూమి కొనుగోలు పథకం అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. అల్లూరులో ఉన్న దళిత మహిళలకు సింగపేట ప్రాంతంలోని ఖాళీ భూములు పంపిణీ చేయాలని, గ్రావెల్ ఎత్తుతున్నవారిపై పి.డి. యాక్టు పెట్టాలని కోరారు. ప్రభుత్వ భూములు సర్వనాశనం చేసిన అధికార పార్టీ నేతలకు వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యానాది సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు బాపట్ల సత్యవతమ్మ, జెడ్డా వాసు, కె పెంచలయ్య, మద్దెల లలితమ్మ, గోళ్ళ విజయమ్మ, చౌటూరి శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

పోలీసులేని సమాజాన్ని ఊహించలేం

విద్యార్థులకు జిల్లా యస్.పి. కె. తిరుమలేశ్వర రెడ్డి అవగాహన

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : పోలీసు అమర వీరుల వారోత్సవాలలో భాగంగా ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్‌లో విద్యార్థినీ విద్యార్థులకు పోలీసుల త్యాగాలపై సెమినార్ నిర్వహణ.ఎటువంటి సమస్య, విపత్కర పరిస్థితులు వచ్చినా మొదట గుర్తు వచ్చేది పోలీసే. పోలీసు విధి నిర్వహణ శ్రమతో కూడుకున్నది. సమసమాజం కోసం, ప్రజా రక్షణ కొరకు అహర్నిశలు విధి నిర్వహణలో శ్రమించే పోలీసుల త్యాగాలను ఎన్నటికీ అందరం గుర్తుంచుకోవాలి.సమాజంలో పోలీసుల పాత్ర, విధులు, త్యాగాలపై ప్రజల్లో అవగాహన కలిగి ఉంటే తద్వారా పోలీసులపై గౌరవం పెరుగుతుంది.1959, %ూజు% 21 న హిమాలయాల్లోని లడక్ లో జవానులను బలిగొనడంతో వారి వీర మరణానికి చిహ్నంగా ప్రతి సంవత్సరం సంస్మరణ దినం జరుపుకుంటున్నాము.యువత పోలీసు శాఖ వైపు ఆసక్తి చూపాలని పోలీసుల త్యాగాలను తెలియజేసే జీవిత లక్ష్యాన్ని నిర్ణయించుకునే, యువతను ఉత్తేజపరిచే వీడియోలనుచూపించారు.అనంతరం వక్తలు మాట్లాడుతూ పోలీసుల త్యాగాలను యువత కష్ట పడే మనస్తత్వం, మంచి భావాలను పెంపొందించుకోవాలనితల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు.యువత ప్రేమ పేరుతో మోసపోవద్దని, వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ ఇవ్వద్దని, తల్లిదండ్రులను తప్ప అనామకులను నమ్మవద్దని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. అనంతరం విద్యార్థులు మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కొరకు పోలీసులు చేస్తున్న త్యాగాలను గురించి తెలియజేస్తూ, పోలీసులకు కృతజ్ఞతలుతెలిపారు. టౌన్ డీఎస్పీ ఆధ్వర్యంలో నిర్వ హించిన ఈ కార్యక్రమంలో జిల్లా యస్.పి.తో పాటు అడిషనల్ యస్.పి. (క్రైమ్స్), లీగల్ అడ్వైజర్, మోటివేషనల్ స్పీకర్ నరసింహారెడ్డి, నారాయణ కళాశాల ప్రొఫెసర్ శ్రీధర్, రూరల్, ట్రాఫిక్, టౌన్, పోలీసు అధికారులు, పలు కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి వెంటే గూండాలు, - జనసేన నేత అళహరి సుధాకర్ ఆరోపణ



విశాలాంధ్ర - కావలి : గూండాయిజం, రౌడియింజం చేసే వ్యక్తులు ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి వెంటే ఉన్నారని జనసేన పార్టీలో కానీ, జనసేన నేతలు కానీ ఎవరు లేరని జనసేన పార్టీ కావలి నియోజకవర్గ ఇంచార్జ్ అళహరి సుధకార్, జనసేన జిల్లా కార్యదర్శి సమ్మను వెంకటసుబ్బయ్య, నియోజకవర్గ అధికార ప్రతినిధి రుషికేష్, పట్టణ అధ్యక్షుడు పొబ్బా సాయి విఠల్, నియోజకవర్గ కో ఆర్డనేటర్ తిరుమల శెట్టి సుధాకర్ ఆరోపించారు. సోమవారం పట్టణంలోని జర్నలిస్ట్ క్లబ్ నందు వారు మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ కావలి లో జరిగిన ఆర్టీసీ బస్సు డ్రైవర్ పై దాడి ఘటనలో ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి జనసేన, టీడీపీ, బిజెపి పార్టీ వారిపై నిందలు వేసారని మా అధినాయుకుడు పవన్ కళ్యాణ్‌పై కూడా సంస్కారం లేకుండా ఓయ్ అంటూ మాట్లాడటం సరికాదన్నారు. గూండాయిజం , రౌడియిజం చేసే వారు మీ పార్టీలో మీ వెనుకనే ఉన్నారన్నారు. మీరు నిన్న స్క్రీన్ మీద చూపించిన శివారెడ్డి అనే అతను మీ పార్టీలో జగన్మోహన్ రెడ్డికోసం పనిచేస్తున్నానని తన ఫేస్ బుక్ ఐడిలో పెట్టుకుని ఉంటే మా పార్టీకి అంటకట్టడం సరికాదన్నారు. అసలు నిందితుల పోటోలు వదిలేసి ఆ దాడి కేసులో సంబంధం లేని కొందరు పోటోలు చూపించటం పద్దతి కాదన్నారు. గతంలో కావలి ఆర్టీసీ బస్టాండ్ లో కందుకూరు బస్సు డ్రైవర్ ను కొట్టిన మీ పార్టీ వ్యక్తి హనీఫ్ మీ దగ్గరే ఉన్నారు కదా? అన్నారు. ఆ రోజు అతనిపై కేసు పెట్టకుండా రాజీ చేసింది మీరు కాదా అన్నారు. కావలి మార్కెట్ వీధిలో దళిత మహిళ పై దాడి చేసిన వ్యక్తి మీకు ఫ్లెక్సీలు వేసి మీ పార్టీలోనే ఉన్నారన్నారు. దగదర్తి మండలం ఉలవపాళ్ల పెట్రోల్ బంకులో దాడి చేసిన వ్యక్తులు మీ పార్టీలోనే ఉన్నారన్నారు. గ్రావెల్ మాఫియా, ఇసుక మాఫియా వారు మీ దగ్గరే ఉన్నారన్నారు. ప్రశాంతమైన కావలిని పులివెందుల లాగా మార్చేస్తుంది ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డిని అన్నారు. పది సంవత్సరాలు గా కావలి లో ఎమ్మెల్యేగా ఉన్నా రౌడియింజం ను అణచివేయాల్సింది పోయి ప్రోత్సహించారన్నారు. టీడీపీ నేత మలిశెట్టి పై దాడి చేయించింది మీరు కాదా అన్నారు. అఖరికి మీ కారును కూడా రౌడీ ముఠా గుద్దారని చెప్పుకోవటం మీ పనితనానికి నిదర్శనం అన్నారు. రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డికి ప్రజలు బుద్ధి చెప్తారన్నారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ పట్టణ గౌరవ అధ్యక్షుడు బెల్లంకొండ కొండ వెంకటేశ్వర్లు, పవన్ కళ్యాణ్ ప్యాన్స్ పట్టణ అధ్యక్షుడు ఆలా శ్రీనాధ్, నాగార్జున, శ్రీను, వెంకీ, తదితరులు పాల్గొన్నారు.

హెన్రీ డ్యూనాంట్‌కు ఘన నివాళి

విశాలాంధ్ర - కావలి : రెడ్ క్రాస్ ఉద్యమస్థాపకులు హెన్రీ డ్యూనాంట్ 123వ వర్ధంతి సందర్భంగా రెడ్ క్రాస్ భవనంలో సోమవారం ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కావలి రెడ్ క్రాస్ చైర్మన్ డి రవిప్రకాష్ మాట్లాడుతూ సర్ హెన్రీ డ్యూనాంట్ ఉత్తర ఇటలీలోని సాల్ఫెరెనో అనే ప్రాంతంలో జరిగిన యుద్ధ బాధితులకు, సైనికులకు సేవలందించారని, ఆ స్ఫూర్తితో సాల్ఫెరెనో జ్ఞాపకాలు అనే పుస్తకం వెలువరించారని, ఐదుగురు స్నేహితులతో రెడ్ క్రాస్ ఉద్యమానికి నాంది పలికారని పేర్కొన్నారు. 1901 సంవత్సరంలో నోబెల్ శాంతి బహుమతిని పొందారన్నారు. ఈ సందర్భంగా ఆదివారం రాత్రి కొత్తవలస వద్ద జరిగిన రైలు ప్రమాద బాధితులకు సకాలంలో సేవాలందించిన విజయనగరం, విశాఖపట్నం జిల్లాల రెడ్ క్రాస్ బృందాలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ బాధ్యులు దామిశెట్టి సుధీర్ నాయుడు, గంధం ప్రసన్నాంజనేయులు, కలికి శ్రీహరి రెడ్డి, కె హరినారపరెడ్డి, ఓరుగంటి వెంకటేశ్వర్లు, ఏ జె మల్లేశ్వరరావు, గంధం రేవతి, విజయేశ్వరి, పద్మావతి, శేషమ్మ, మాధురి, బియస్ ప్రసాద్ పాల్గొన్నారు.

సవాల్‌కు ప్రతి సవాల్ విసిరిన పసుపులేటి సుధాకర్

విశాలాంధ్ర - కావలి : స్థానిక ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి తాడేపల్లి లోని వైసీపీ కార్యాలయం నుండి ప్రెస్ మీట్ నిర్వహించి చేసిన ఆరోపణలపై పిఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పసుపులేటి సుధాకర్ స్పందించి ప్రతి సవాల్ విసిరారు. సోమవారం పిఎస్ఆర్ ట్రస్ట్ కార్యాలయంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ డ్రైవర్ పై దాడి జరిగిన రోజు కనీసం అతనిని పరామర్శించకుండా ఉన్నావని, ఆ ఉదంతం ఒక్కసారిగా రాష్ట్రం మొత్తం పాకడంతో కావలి లో ఏం జరుగుతుందని నిన్ను చీవాట్లు పెడితే బెంగుళూరులో ఉన్న నువ్వు హుటాహుటిన తాడేపల్లికి వెళ్ళి ఏం చెపుతున్నావో కూడా తెలియకుండా ఎవరో రాసిచ్చిన స్క్రిప్టు చదువుతున్నావని విమర్శించారు. ఒక నియోజకవర్గానికి ఎమ్మెల్యే అయ్యుండి నాపైనే దాడి చేసారని చెప్పుకోవడం సిగ్గుగా అనిపించట్లేదా? అన్నారు. నీవు మాట్లాడిన ప్రెస్ మీట్‌లో గుర్రంకొండకి, దేవరకొండకి తేడా తెలీకుండా మాట్లాడుతున్నావు. అసలు రెండు సార్లు శాసన సభ్యుడిగా ఎలా గెలిచావు? అని ప్రశ్నించారు. గుర్రంకొండ అరుణ్ కుమార్ కి ఈ విషయంలో ఎటువంటి పాత్ర లేదని, కావాలని నిందలు వేయడం తగదన్నారు. జగన్ మోహన్ రెడ్డి ఆస్తులపై ఈడి అటాచ్‌లు జరిగినంత మాత్రాన రాష్ట్రం లో రెడ్లు అందరు నిందితులు అవుతారా? అని ప్రశ్నించారు. నువ్వు నిన్న చేసిన సవాలు అబద్దమని నేను నిరూపిస్తా రండి ప్రజా కోర్టులోకి అని సవాల్ విసిరాడు.

ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్‌ల ప్రక్రియ తనిఖీ :కలెక్టర్

విశాలాంధ్ర - నెల్లూరు :ఎన్నికల ప్రక్రియలో వినియోగించే ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్‌లు ఎన్నికల కమిషన్ నిర్దేశించిన గడువు లోగా తనిఖీ పూర్తి చెయ్యాలని జిల్లా కలెక్టర్ ఎం. హరి నారాయణన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. స్థానిక ఆర్డిఓ కార్యాలయ ఆవరణలో ఉన్న ఓటింగ్ యంత్రాల గోడౌన్లో ఈవీ ఎంల పర్యవేక్షణ అధికారి , బెల్ ఇంజనీర్ల ఆధ్వర్యంలో జరుగుతున్న ఈవీఎంల తనిఖీ ప్రక్రియను జిల్లా కలెక్టర్ సోమవారం మరోసారి పరిశీలించారు.ఎన్నికల ప్రక్రియలో వినియోగించే ఈవీఎంల తనిఖీ పకడ్బందీగా , జాగ్రత్తగా చేయాలని సూచించారు. ఇప్పటికే పార్ల మెంట్ నియోజకవర్గానికి సంబందించిన ఈ వి ఎం ల ప్రథమ స్థాయి తనిఖీ పూర్తి అయ్యిందని, అసెంబ్లీ లకు సంబందించిన ఈవి ఎం లు తనిఖీ మాక్ పోల్ దే అయిన 10 వ తేదీ నాటికి పూర్తి చేయాలన్నారు. తనిఖీ పూర్తి అయిన పార్లమెంట్ ఈ వి ఎం లు గోడౌన్ లో ఒక ప్రక్కన వేరుగా భద్రపరచాలన్నారు. కొత్త గోడౌన్‌లో జరుగు తున్న ఈవిఎం ల తనిఖీ కి ఆటంకం లేకుండా పాత గోడౌన్‌లో వున్న ఈవిఎం లను కొత్త గోడౌన్ లోనికి మంగళ వారం ఉదయం 7 గంటల నుంచి 9 గంటల లోపు మార్చాలన్నారు. వర్షాలకు గొడౌన్ బయట విధులు నిర్వహించే సిబ్బందికి అసౌకర్యం లేకుండా టెంట్లు వేయాలని ఆర్డీఓకు సూచించారు.ఏ అధికారి సెల్ ఫోన్ తో ఈ వి ఎం గోడౌన్ లోకి ప్రవేశించ కూడదనే నిబంధన వుండటం తో ముందుగా కలెక్టర్ తన సెల్ ఫోనును అక్కడ ఏర్పాటు చేసిన కౌంటర్ లో అప్పగించి , రిజిస్టర్ లో సంతకం చేసి, తనిఖీ అనంతరం ఈవీఎం గోడౌన్ లోనికి వెళ్లి పరిశీలించారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ఈ వి ఎం ల పర్యవేక్షణ అధికారి,మరియు తెలుగు గంగ స్పెషల్ కలెక్టర్ బి.చిన ఓబులేసు, ఆర్డీఓ మాలోల తదితరులు పాల్గొన్నారు.

24వ డివిజన్ పడారుపల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు రూరల్ నియోజక వర్గం లోని పదారుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24/3 సచివాలయంలో నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇంచార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డిఆదేశాల మేరకు విజయ డైరీ చైర్మన్ కొండ్రేడ్డి రంగారెడ్డి సూచనల మేరకు సోమవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాని నిర్వహించారు. పేద మధ్య తరగతి ప్రజలకు మంచి ఉచిత వైద్య సదుపాయాలను కల్పిస్తూ ఉచితంగా మందులను అందజేస్తారు. డివిజన్లోని ప్రజలు ఈ కార్యక్రమాన్ని తప్పకుండా సద్వినియోగం చేసుకోవాలని 24వ డివిజన్ ఇంచార్జీలు నీళ్లసునీల్ యాదవ్, ఉడత మురళీ యాదవ్, ఇసనక సురేంద్ర రెడ్డిలు ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు ఇసనక ఆదిశేషారెడ్డి, చిట్టమూరు విష్ణు, వైద్య ఆరోగ్య, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, ప్రజలు పాల్గొన్నారు.

శిధిలమైన ఆర్ అండ్ బి అతిథి గృహ స్థలంలో

డిగ్రీ కళాశాల, ఇంజనీరింగ్ కళాశాలలు ఏర్పాటు చెయండి-పఠాన్

విశాలాంధ్ర- రాపూరు : రాపూరు లోని ఫైర్ కార్యాలయం ప్రక్కనే రోడ్లు, భవనాల శాఖకు చెందిన సుమారు ఎకరాల 2. 50 సెంట్లు స్థలంలో శిధిలమైన అతిథి గృహం, కార్యాలయం వుంది.ఆ స్థలాన్ని డిగ్రీ కళాశాల, ఇంజనీరింగ్ కళాశాలలు ఏర్పాటు చేయాలని సోమవారం మండల్ పరిషత్ కార్యాలయంలో జరిగిన జగనన్న చెబుదాం స్పందన కార్యక్రమంలో రాపూరు మండల తహసీల్దార్ ప్రసాద్‌కు అర్ష్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పఠాన్ నూరేనబి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పఠాన్ మాట్లాడుతూ ప్రభుత్వ స్థలం లో గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ, ఇంజనీర్ కాలేజీ లను ఆంధ్ర ప్రదేశ్ గవర్నమెంట్ పరం గా ఏర్పాటు చేసి రాపూరు మండల్ లో ప్రొఫెషనల్ ఎడ్యుకేషన్ విద్య అభివృద్ధి చెయ్యాలన్నారు.

కరువు నివారణకు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలి - బిజెపి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : కరువును ఎదుర్కొనేందుకు ప్రత్యామ్నాయ మార్గాలు ప్రకటించాలని బిజెపి నమామీ గంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్ నెల్లూరు జిల్లా కలెక్టర్ హరి నారాయణన్ కు స్పందన కార్యక్రమంలో విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో 54% వర్షపాతం తక్కువగా నమోదయింది.రాష్ట్రంలో679మండలాలకు గాను 340 మండలాలలో కరువుపరిస్థితులునెలకొనిఉన్నాయిరాష్ట్రంలో ప్రధాన జలాశయాలు శ్రీశైలం నాగార్జునసాగర్ సోమశిల కండలేరులలో నీటి నిల్వలు అడుగంటిపోయాయి.నెల్లూరు జిల్లా అధికారులు రైతులను పంటలు వేసుకోవద్దని ఇప్పటికే ప్రకటించారు. ఆరుతడి పంటలైన పెసరా మినుము సజ్జ జొన్న వేరుశనగ పంటలు సాగు చేయమని అధికారులు చెబుతున్నారు.రాష్ట్ర ప్రభుత్వం తక్షణ స్పందించి కరువు మండలాలను అధ్యయనం చేసి రైతాంగానికి ప్రత్యామ్నాయ మార్గాలు వెంటనే తెలియజేయాలని రమేష్ కలెక్టర్ను కోరారు.ఈ కార్యక్రమంలో దాసరి రాజేంద్రప్రసాద్ కంచర్ల నారాయణ యాదవ్ ఉడత ప్రభాకర్ యాదవ్, బేరినారాయణరావు. కాలంగి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

కంబాలపల్లిలో ఇంటింటా వైద్యం

విశాలాంధ్ర- రాపూరు : ఇంటింటా వైద్యం ఇంటి వద్దకే డాక్టర్ జగ నన్నా అరోగ్య సురక్షా కార్యక్ర మం రాపూరు మండలం లోని కంబాలపల్లిసచివాలయ పరిధిలో సోమవారం ఎంపీడీవోఅప్పా జీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాపూరు మండల జెసిఎస్ ఇంచార్జీ లక్ష్మీ నారాయణరెడ్డి ప్రత్యక్ష పర్యవేక్షణ చేశారు.ఈ కార్యక్రమంలో వెపినాపి ప్రాధమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సూర్యదర్మేంద్ర, దయాకర్ రెడ్డి,ఎంపిడిఓ అప్పాజీ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ జిలాని బాష మండల వైఎస్ఆర్ సిపి నాయకులు, సర్పంచ్, వైద్యా ధికారిణి ప్రమీలా రాజ్యకుమారి వైద్యాధికారి డాధక్టర్ సూర్యదర్మేంద్ర,డాక్టర్లు డాక్టర్ మధుసూదన్,డాక్టర్ మమత, వైద్య ఆరో గ్య సూపర్వైజర్స్,ఆరోగ్యశ్రీ, ఏఎన్ఎంలు,104, అంగన్వాడి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు,తదతరులు పాల్గొన్నారు.

నేడు వెంకటగిరిలో టీడీపీ విస్తృత సమావేశం

హాజరుకానున్న రాపూరు మండల నేతలు

విశాలాంధ్ర-రాపూరు : వెంకటగిరి పట్టణంలో మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు వెంకటగిరి పట్టణంలోని ఎస్ఆర్ఎల్ కల్యాణ మండపంలో వెంకటగిరి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు,టీడీపీ ఇంచార్జి కురుగొండ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో నియోజకవర్గ విస్తృత సమావేశం జరుగుతుంది. ఈసమావేశంలో ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర, తిరుపతి పార్ల మెంట్ అధ్యక్షులు గొల్ల నరసింహా యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పరసారత్నం, రాష్ట్ర కార్యదర్శి గంగోడునాగేశ్వరరావు, వెంకటగిరి నియోజకవర్గ పరిశీలకులు,రాష్ట్ర కార్యదర్శి జన్ని రమణయ్య, తిరుపతి పార్లమెంట్ ఐటీడీపీ అధ్యక్షులు యాచేంద్ర తదితరులు పాల్గొంటున్నారు. ఈ సమావేశానికి రాపూరు మండలంలోని టీడీపీ క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జిలు, బూత్ ఏజెంట్లు, పార్లమెంట్ నాయకులు, మండలనేతలు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని రాపూరు మండల తెలుగుదేశం అధ్యక్షులు దందొలు వేంకటేశ్వరెడ్డి పిలుపు నిచ్చారు.

జగనన్న ఆరోగ్య సురక్షలో విస్తృత వైద్య సేవలు

విశాలాంధ్ర-బిట్రగుంట: బోగోలు మండలంలోని చెన్నారాయుని పాలెం గ్రామసచివాలయ పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా సోమవారం 510 మందికి వైద్య సేవలు అందించారు.కావలి శాసనసభ్యుడు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోనిప్రతిపేదవాడికి మెరుగైన ఉచితవైద్యం అందించి పేదవాని కళ్ళల్లో ఆనందాన్ని చూడడమేలక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంటగ్రామ సర్పంచ్ కొమారిగిరిబాబు మండల కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు యువతఅధ్యక్షుడుమేకల శ్రీనివాసులు స్థానికనాయకులు పవన్ కుమార్ రెడ్డి ఎంపీడీవో వెంకటసుబ్బారావు కోవూరుపల్లి వైద్యా ధికారి సీమ తబసం ఐసిడిఎస్ సూపర్వైజర్ సుభాషిణి వైద్య, సచివాలయ, వాలంటీర్లు తదితరులు ఉన్నారు.

విజయసాయిరెడ్డిని కలిసిన జక్కం శ్రీనివాసరెడ్డి

విశాలాంధ్ర-వరికుంటపాడు: సామాజిక సాధికార బస్సు యాత్ర ఉదయ గిరి నియోజకవర్గంలోకి ప్రవేశించి ఉదయగిరిలో భారీ సభ నిర్వహిం చారు. ఈ సందర్భంగా నెల్లూరు, బాపట్ల,ప్రకాశం జిల్లాల కోఆర్డినేటర్ విజయసాయిరెడ్డిని మర్యాద పూర్వ కంగా కలిసి ప్రస్తుత రాజకీయాలపై వరికుంటపాడు మండల సింగిల్ విండో డైరెక్టర్ జక్కం శ్రీనివాసులు రెడ్డి చర్చించారు.

ప్రభుత్వ ఉధ్యోగులు, అధికారులంటే..

వైసీపీనేతలకు చులకన భావం ఎందుకు ? - తెదేపా అధికార ప్రతినిధి గోచిపాతల మోషే

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరు కావలి పట్టణం పరిధిలోని మద్దూరుపాడు గ్రామం సమీపంలో ఆర్టీసీ బస్సు డ్రైవర్ రామ్ సింగ్ పై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రౌడీలు దాడిచేసిన సంఘటన మరువకముందే పీలేరు మండలం తాసిల్దార్ కార్యాలయంలో సర్వేయర్ పై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రౌడీలు అనిల్ రెడ్డి, సునీల్ రెడ్డి రెచ్చిపోయి దాడిచేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే ఒక ప్రకటన తెలిపారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేపట్టిన తర్వాత ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులకు భద్రత లేకుండా పోయిందని , రాష్ట్రంలో ప్రతిరోజు ఏదో ఒక మూలన ప్రభుత్వ ఉద్యోగులపై నిత్యందాడులు జరుగుతూనే ఉన్నాయన్నారు.కావలి పట్టణంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రౌడీలు రోడ్డుకు అడ్డంగా బైకు నిలబెడితే ఆర్టీసి బస్సు డ్రైవర్ రామ్ సింగ్ హర్న్ కొట్టి బైకు పక్కకు తీయమన్నందుకు ఆయనపై దాడిచేశారని అలాగే పీలేరు మండలంలో కోర్టు పరిధిలో ఉన్నటువంటి భూమిని అనుభవంలో ఉన్నట్లుగా క్లియరెన్స్ లెటర్ ఇవ్వాలని రెవెన్యూ అధికారులపై అనిల్ రెడ్డి , సునీల్ రెడ్డి ఒత్తిడి దాడిచేయడం శోచనీయమన్నారు. ప్రభుత్వ ఉద్యోగులపై దాడి చేసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రౌడీమూకలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు...వైసీపి కన్వీనర్ బొర్రా సుబ్బిరెడ్డి

విశాలాంధ్ర-మర్రిపాడు: ప్రతి పేదవానికి మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి కార్పొరేట్ వైద్యం ప్రజల వద్దకు తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని వైసిపి యువ నాయకులు చంద్రా నారాయణస్వామి అన్నారు. సోమవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పల్లవోలు సచివాలయ పరిధిలోని తిక్కవరం గ్రామంలో అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైయస్సార్సీపి మండల కన్వీనర్ బొర్రా సుబ్బిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని పేదలందరికీ అభివృద్ధి సంక్షేమ పథకాల అమలతో పాటు జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించి వారి ఆరోగ్యాన్ని కూడా సంరక్షించాలన్న గొప్ప ఆలోచనతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష ప్రవేశ పెట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నాగమణి, వైద్యాధికారి గోపీనాథ్,కంటి వైద్యనిపుణులు డాక్టర్ చంద్ర. సుబ్రహ్మణ్యం, ఈవోపీఆర్డి మస్తాన్ఖాన్,గంగినేని. రవీంద్రబాబు,పొంగూరు. సుధాకర్, సర్పంచ్ బిల్లుపాటి. రమాదేవి, పరిశీలకులు సోమశిల వైఎస్ఆర్సిపి నాయకులు వెంకటరమణ,వైసిపి నాయకులు మౌలాలి,చెవుల.శ్రీనివాసులు, సచివాలయ కన్వీనర్లు బోయపాటి. నాగేశ్వరరావు,ఎస్.కె గౌస్ బాషా, పంచాయతీ కార్యదర్శి మహేష్, స్పెషలిస్ట్ డాక్టర్లు,మండలంలోని పిహెచ్సి సూపర్వైజర్స్, ఏఎన్ఎంలు,ఆశా వర్కర్లు, స్థానిక సచివాలయ సిబ్బంది, గృహసారథులు,వాలంటీర్లు పాల్గొన్నారు.

దివ్యాంగ బాలికకు వినికిడి పరికరం పంపిణీ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :వినికిడి లోపంతో ఉన్న బాలికకు వినికిడి పరికరం కావాలని జగనన్నకు చెబుదాంలో వినతి పత్రం ఇవ్వడంతో వెంటనే జిల్లా కలెక్టర్ ఎం హరి నారాయణన్ స్పందించారు. సోమవారం నెల్లూరు కలెక్టరేట్లో నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి సంగం ఎస్టీ కాలనీకి చెందిన దివ్యాంగురాలు బండి పూజిత బుచ్చిరెడ్డిపాలెం లోని ప్రగతి చారిటీస్ లో రెండో తరగతి చదువుతుందని, వినికిడి లోపంతో ఇబ్బంది పడుతుందని, వినికిడి పరికరం అందించాలని ఆమె తల్లి నాగలక్ష్మి కలెక్టర్కు వినతి పత్రం అందజేశారు. దీంతో వెంటనే స్పందించిన కలెక్టర్ దివ్యాంగుల సంక్షేమ శాఖ ద్వారా వినికిడి పరికరం అందించారు. కలెక్టర్ వెంట దివ్యాంగుల సంక్షేమ శాఖ ఏడి అక్బర్ అలీ ఉన్నారు. ఈ సందర్భంగా తమ బిడ్డకు తక్షణమే స్పందించి వినికిడి పరికరం అందజేసిన కలెక్టర్, అధికారులకు తల్లి కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా జీన్ హెన్రీ డ్యూనంట్ వర్ధంతి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా శాఖ రెడ్ క్రాస్ను స్థాపించిన జీన్ హెన్రీ డ్యూనంట్ వర్ధంతిని 30 అక్టోబర్ 2023 న రెడ్ క్రాస్ కాన్ఫరెన్స్ హాల్, నెల్లూరు నందు జీన్ హెన్రీ డ్యూనంట్ చిత్రపటానికి రెడ్ క్రాస్ కోశాధికారి పి. సురేష్ కుమార్ జైన్ మేనేజింగ్ కమిటీ సభ్యులు దాసరి రాజేంద్రప్రసాద్లు పూల మాలను వేసి నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా దాసరి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ జీన్ హెన్రీ డ్యూనంట్ 1859 జూన్ 24న వ్యాపార నిమిత్తమై లావర్డి నగరానికి వెళ్తున్న సమయంలో ఫ్రాన్స్ ఆస్ట్రియాల మధ్యన జరుగుతున్న యుద్ధం వల్ల గాయపడిన సైనికులకు ప్రథమ చికిత్స లేక బాధపడుతున్న వారికి సంరక్షణ లేకపోవడాన్ని గమనించి ఆందోళనకు గురై స్థానిక జనాభా సహాయంతో వారికి సహాయ సహకరాలను అందించడంలో చొరవ తీసుకున్నారు. జెనీవాకు తిరిగి వచ్చిన తర్వాత, అతను తన అనుభవాలను "ఎ మెమరీ ఆఫ్ సోల్ఫెరినో" పుస్తకంలో నమోదు చేశారు, మొదటి జెనీవా ఒప్పందంపై సంతకం చేయడానికి దారితీసింది. అతిపెద్ద స్వతంత్ర మానవతావాద సంస్థ గా అవతరించి ప్రపంచవ్యాప్తంగా దాదాపు 1.6 కోట్ల మంది సభ్యులు ఉన్నారు. మానవత, నిష్పాక్షికత, సమతౌల్యత, స్వతంత్రం, వాలంటరీ సేవ,ఐక్యత, విశ్వజనీయత అను ఏడు సూత్రాల అమలు ధ్యేయంగా పనిచేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా శాఖ, రక్తనిధి, స్పాస్టిక్ సెంటర్, మోర్గ్ సిబ్బంది పాల్గొన్నారు.

పారదర్శకత లోపించిన భూసర్వే

కలెక్టర్కు జనసేన నాయకులు కిషోర్ వినతి



విశాలాంధ్ర-నెల్లూరు సిటీ : జిల్లాలో నిర్వహిస్తున్న భూముల సర్వే పారదర్శకత లోపించిందని, జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ కలెక్టర్ హరి నారాయణ కు సోమవారం స్పందనలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహిస్తున్న భూహక్కుల సర్వే బక్షిస్తున్నట్లు ఉందని విమర్శించారు. ప్రభుత్వం జగనన్న శాశ్వత భూ హక్కు కల్పించేందుకు ఈ సర్వే నిర్వహిస్తుందని తెలిపారు. ప్రభుత్వ భూములను పెద్దలు కాజేసేందుకు చేస్తున్న ప్రయత్నంలా ఈ సర్వే ఉందని విమర్శించారు. భూములు సర్వే చేసేటప్పుడు ఎమ్మార్వోలు గాని, భూ హక్కు కలిగిన రైతులు కానీ దగ్గర ఉండాల్సిన అవసరం లేకుండా ఈ సర్వే నిర్వహించడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. కేవలం డ్రోన్ లను ఎగురవేసి భూ హక్కును నిర్ణయించడం పొరపాటని అభిప్రాయం వ్యక్తం చేశారు. కోవూరు నియోజకవర్గం గుట్టలమ్మ పాడు, దామాయుగుంట, కొత్త వంగళు గ్రామాలలో అనేక అవకతవకలు ఉన్నాయని అక్కడి రైతులు తీవ్ర ఆవేదన చెందుతున్నారని అన్నారు. సర్వేలోని సమస్యలను పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జనసేన నాయకులు ప్రశాంత్ గౌడ్, కాపు సంక్షేమ సేన నెల్లూరు జిల్లా వర్కింగ్ ఇన్చార్జ్ సుధా మాధవ్, షాజహాన్, హేమచంద్ర యాదవ్, మౌనిష్ , కేశవ తదితరులు వినతి ఇచ్చిన వారిలో ఉన్నారు.

సబ్ డివిజనల్ నూతన కార్యాలయ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - కందుకూరు రూరల్ : కందుకూరు పట్టణ పరిధిలోని 60 అడుగుల రహదారిలో గ్రామీణ నీటి సరఫరా పారిశుద్ధ్య శాఖకు సంబంధించిన సబ్ డివిజనల్ నూతన కార్యాలయ భవనాన్ని కందుకూరు ఎమ్మెల్యే మానుగుంట మహీధర రెడ్డి సోమవారం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రస్తుత నెల్లూరు జిల్లాలో గ్రామీణ నీటి సరఫరా శాఖకు సంబం ధించిన ఏకైక సబ్ డివిజన్లో సొంత భవనం కందుకూరులో మాత్రమే ఉండటం గర్వంగా ఉందని అన్నారు గతంలో పంచాయతీరాజ్ శాఖ కార్యాలయంలో ఈ శాఖకు సంబంధించిన కార్యాలయం ఉండేదని అయితే అధికారులు మాకు స్థలం చూపిస్తే నూతన భవనాన్ని నిర్మించుకుంటామని కోరగా రెవిన్యూ అధికారులతో సంప్రదించి స్థలం మంజూరు చేయించడం జరిగిందని అన్నారు అనంతరం వెంటనే భవన నిర్మాణం పూర్తి అయిందని భవన నిర్మాణం అద్భుతంగా నిర్మాణం జరిగిందని అధికారులు సంతోషంగా ఉందని అన్నారు బిల్డింగ్ కాంట్రాక్టు ఏది ఆలోచించకుండా బిల్లులు ఎప్పుడు వచ్చినా తన బాధ్యతను సక్రమంగా నిర్వహించారని అభినందించారు అధికారులు ప్రహరీ గోడ మరో అంతస్తు నిర్మాణం గురించి కోరారని వారు ఎస్టిమేట్స్ వేసి అందిస్తే నిధులు మంజూరు చేయిస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో ఆర్ డబ్ల్యు ఎస్ ఈ ఈ ఎం శ్రీనివాసరెడ్డి డిఇ రామ్మోహన్రావు ఏ ఈరాజశేఖర్ ఎంపీడీవో విజయ శేఖర్ వైసీపీ నాయకులు బిల్డింగ్ కాంట్రాక్టు లు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమంలో జగన్ రికార్డు ..ఎంపీ విజయసాయి రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : చంద్రబాబు నాయుడు 14 ఏళ్ల పాలనలో చేయలేని అభివృద్ధి, సంక్షేమం జగన్మోహన్ రెడ్డిముఖ్యమంత్రిఅయిన తరువాత కేవలంనాలుగున్నర ఏళ్లలో చేసి చూపించారని దక్షిణ కోస్తా జిల్లాల వైకాపా రీజనల్ కోఆర్డినేటర్, రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డి అన్నారు. నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గం వింజమూరు పట్టణంలో సోమవారం సామాజిక సాధికార బస్సుయాత్రలో భాగంగా వివిధ వర్గాల ప్రతినిదులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విజయసాయి రెడ్డి మాట్లాడుతూ 2024లో రాష్ట్ర ప్రజలందరూ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకుంటే మరింత అభివృద్ధి చేసి చూపిస్తారని అన్నారు. 1.60కోట్ల గృహాలు ఉండగా అందులో 87% మందికి ఏదో ఒక రూపంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో లబ్ధి చేకూరిందని అన్నారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద దేశంలో 1.19కోట్లు గృహాలు మంజూరు కాగా 20% గృహాలు కేవలం రాష్ట్రంలో సాధించుకున్నారన్నారు. ఉద్యోగ కల్పనలో కూడా రికార్డు సృష్టించారని, గ్రామ వార్డు సచివాలయాలు ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించారన్నారు. 2.65 లక్షల మంది వలంటీర్లను నియమించారని, అలాగే 4లక్షల పైచిలుకు గృహ సారధులు నియమించారని అన్నారు.26 జిల్లాల్లో జిల్లా ఆసుపత్రులు ఏర్పాటు చేస్తూ, వైద్య కళాశాలలు కూడా ఏర్పాటు చేశారని అన్నారు. నాడు-నేడు కార్యక్రమంలో బాగంగా కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చేశారన్నారు. ప్రతిపక్షాలు కేవలం రోడ్లు బాగులేవని మాత్రమే విమర్శించగలుగుతున్నాయని, ఎన్నికలకు మందే పాడైపోయిన రోడ్లు మరమ్మత్తులు చేపడతామని అన్నారు. నియోజకవర్గంలోని 2.45 లక్షల మందికి సీఎం జగన్ చేసిన మంచిని వివరించాలని కోరారు. కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రులు అంజాద్ భాషా, నారాయణ స్వామి, ఎమ్మెల్యే, మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్, రాజ్యసభ సభ్యులు బీదా మస్తాన్ రావు, నగర మేయర్ స్రవంతి, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

సీఎం జగన్ ది సామాజిక విప్లవం

రాష్ట్ర ముఖ్యమంత్రిజగన్ ది సామాజిక విప్లవం అని ఎంపీ విజయసాయిరెడ్డి అన్నారు. నెల్లూరు జిల్లాలో జరిగిన బస్సు యాత్ర భాగంగా ఉదయగిరిలో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు రాష్ట్రంలో సీఎం ఇచ్చిన ప్రాధాన్యత దేశంలో మరే ఇతర రాష్ట్రంలో సాధ్యం కాలేదన్నారు. మంత్రివర్గ కూర్పులో 68% శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు కేటాయించారని అన్నారు. నామినేటెడ్ పదవుల్లో50 శాతంఆయావర్గాలకు కేటాయించారని తెలిపారు. ఉపముఖ్యమంత్రి పదవుల్లో80% బీసీ,ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు కేటాయించిన ఘనత సీఎం జగన్ దేనని అన్నారు.సీఎం జగన్ సారథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు ఇస్తున్న ప్రాధాన్యత ప్రజలకు వివరించాలని సమావేశంలో విజయసాయి రెడ్డి కోరారు. ఉదయగిరి నియోజకవర్గం నండి ఎమ్మెల్యేగా పోటీచేస్తున్న మేకపాటి రాజగోపాల్ రెడ్డి, నెల్లూరు పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు.

ఉద్యాన, పాడి పరిశ్రమలను కూడా అభివృద్ధి చేయాలి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : జిల్లాలో వ్యవసాయ రంగంతో పాటు ఉద్యాన, పాడి పరిశ్రమలను కూడా అభివృద్ధి చేసేలా సంబంధిత శాఖల అధికారులు దృష్టిం సారించాలని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్ బాబు రెడ్డి పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్లోని ఎస్ఆర్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్ బాబు రెడ్డి అధ్యక్షతన జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశం జరిగింది. జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నిరంజన్ బాబు రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకున్న ప్రత్యేక చర్యలు, సంబంధిత అధికారుల కృషి వలన ఖరీఫ్ సీజన్లో దిగుబడి బాగా వచ్చి ప్రభుత్వం కొనుగోలు చేసే అవకాశం లేకుండానే మంచి గిట్టు బాటు ధర లభించడంతో రైతులు ఎంతో సంతోషంగా వున్నారన్నారని తెలుపుతూ, నేడు జిల్లాలో వర్షాభావ పరిస్థితి వలన 59 శాతం వర్షపాతం తక్కువగా నమోదు కావడం జరిగిందని, ఈ పరిస్థితులను దృష్టిలో వుంచుకొని రబీ సీజన్లో సాగు నీరు విడుదల పై సాగునీటి సలహా మండలి సమావేశాన్ని ఏర్పాటుచేసి నిర్ణయం తీసుకోవాలన్నారు. జిల్లాలో రబీ సీజన్ ప్రారంభమైనందున వ్యవసాయ శాఖ అధికారులు ఇప్పటి నుండి ముందస్తుగా ప్రణాళికలు రూపొందించుకొని రైతులకు అవసరమైన నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, రైతు భరోసా కేంద్రాల ద్వారా అందించేలా వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని నిరంజన్ బాబు రెడ్డి తెలిపారు. నేడు చిరు ధాన్యాల వినియోగం కూడా బాగా పెరిగిందని, అందుకనుగుణంగా చిరుధాన్యాల సాగుపై రైతులను ప్రోత్సహించాలని ఆయన, వ్యవసాయ అధికారులను కోరారు. జిల్లాలో కొబ్బరి సాగును వృద్ధి చేసేలా ఉద్యాన శాఖ అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం వుందని, అదేవిధంగా పాడి పరిశ్రమను కూడా అభివృద్ధి చేసేలా చర్యలు తీసుకోవాలని అయన అధికారులకు సూచించారు. గతంలో ఎన్నడు లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం పాడి పరిశ్రమపై ప్రత్యేక దృష్టి సారించి సంచార పశు వైద్య శాలలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో గౌరవ సభ్యులు చర్చించిన అంశాలను, విషయాలను రాష్ట్ర స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని శ్రీ నిరంజన్ బాబు రెడ్డి తెలిపారు. జాయింట్ కలెక్టర్ శ్రీ కూర్మనాథ్ మాట్లాడుతూ, జిల్లాలో క్రమం తప్పకుండ గ్రామ, మండల, జిల్లా స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశాలు నిర్వహించుకొంటూ, రైతాంగ సమస్యలను ఈ సమావేశాల్లో చర్చించుకోవడం, తద్వారా రైతాంగ సమస్యలను పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవడం జరుగుచుందన్నారు. నేడు జిల్లాలో వర్షా భావ పరిస్థితుల వలన 41 శాతమ మాత్రమే వర్షపాతం నమోదు కావడం జరిగిందని, 59 శాతం వర్షపాతం తక్కువగా నమోదు కావడం జరిగిందన్నారు. ఈ రబీ లో రైతులకు అవసరమైన సాగు నీరు సరఫరాకు త్వరలో జరగబోవు సాగునీటి సలహా మండలి సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రానున్న రోజుల్లో జిల్లాలో హార్టికల్చర్ పథకాలను సమర్ధవంతంగా అమలు చేస్తూ ఉద్యాన పంటలను పెద్ద సంఖ్యలో ప్రోత్సహించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రేషనైజేషన్ లో భాగంగా విలేజ్ అగ్రికల్చరల్ అసిస్టెంట్ లను, విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్ లను సర్దుబాటు ప్రక్రియలో ఆయా రైతు భరోసా కేంద్రాల పరిధిలోని వ్యవసాయ పంటల విస్తీర్ణాన్ని, ఉద్యాన పంటల విస్తీర్ణాన్ని దృష్టిలో వుంచుకొని సర్దుబాటు చేయడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ తెలిపారు. కందుకూరు శాసన సభ్యులు మాట్లాడుతూ, నేడు జిల్లాలో వర్షాభావ పరిస్థితుల వలన 59 శాతం మేర తక్కువ వర్షపాతం నమోదు కావడం వలన ఈ రబీ సీజన్లో రైతులకు అవసరమైన సాగు నీరు ఇవ్వడంలో వ్యవసాయ, ఇరిగేషన్ తదితర సంబంధిత శాఖల అధికారులు కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాల్సిన అవసరం వుందని సూచించారు. అలాగే రైతు భరోసా కేంద్రాల పరిధిలోని వ్యవసాయ పంటల విస్తీర్ణాన్ని, ఉద్యాన పంటల విస్తీర్ణాన్ని దృష్టిలో వుంచుకొని అందు కనుగుణంగా విలేజ్ అగ్రికల్చరల్ అసిస్టెంట్ లను, విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్ లను నియమించాల్సిన అవసరం వుందని, ప్రస్తుతం ఎక్కువ విస్తీర్ణంలో ఉద్యాన పంట సాగు జరుగుచున్న రైతు భరోసా కేంద్రాల్లో విలేజ్ అగ్రికల్చరల్ అసిస్టెంట్ లను నియమించడం జరిగిందని ఆయన సలహా మండలి దృష్టికి తీసుకొని రావడం జరిగింది. కందుకూరు డివిజన్ పరిధిలో పాడి పశువుల సంఖ్య గణనీయంగా తగ్గుచున్నదని ఈ విషయంపై పశు సంవర్ధక శాఖ అధికారులు అధ్యయనం చేయాల్సిన అవసరం వుందని తెలిపారు.

ఈ సమావేశం అనంతరం క్వాలిటీ కౌన్సిల్ అఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో గుడ్ అగ్రికల్చరల్ ప్రాక్టీస్ పై శిక్షణ పొందిన వారికి జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్ బాబు రెడ్డి, జాయింట్ కలెక్టర్ కుర్మనాథ్, కందుకూరు శాసనసభ్యులు మహిధర్ రెడ్డి లతో కలసి సర్టిఫికేట్స్ ను అందచేసారు. అనంతరం వ్యవసాయ ఉత్తమ క్షేత్ర విస్తరణ అధికారిగా జాతీయ స్థాయిలో అవార్డు పొందిన ఇందుకూరు పేట వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఏ. రాజ్ కుమార్ ను ఈ సందర్భంగా శాలువతో సత్కరించారు. తొలుత జిల్లాలో వ్యవసాయ, దాని అనుబంధ శాఖలైన ఉద్యాన శాఖ, పశు సంవర్ధక శాఖ, మత్స్య శాఖ, మైక్రో ఇరిగేషన్,ఇరిగేషన్, మార్కెటింగ్ శాఖ అధికారులు, ఆయా శాఖల ద్వారా రైతుల సంక్షేమానికి, అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాల వివరాలను, గత వ్యవసాయ సలహా మండలి సమావేశంలో చర్చించిన అంశాలపై తీసుకున్న చర్యలపై వివరించారు. ఈ సమావేశంలో హార్టికల్చర్ యూనివర్సిటీ బోర్డు మెంబర్ చంద్రశేఖర్ రెడ్డి, ఎపి సీడ్ బోర్డు మెంబర్ కోటా చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సుధాకర్ రాజు, జిల్లా ఉద్యాన శాఖాధికారి ఎం.వి. సుబ్బారెడ్డి, ఇరిగేషన్ ఎస్.ఈ కృష్ణమోహన్, జిల్లా సహకార శాఖాధికారి సుధాభారతి, నాబార్డ్ డిడిఎం రవి సింగ్, మార్క్ ఫెడ్ డిఎం పవన్, ఏపిఎంఐపి పిడి శ్రీనివాసులు, మార్కెటింగ్ శాఖ ఏ.డి. అనిత కుమారి, పశు సంవర్ధక శాఖ, మత్స్య శాఖ, పౌర సరఫరాల శాఖల అధికారులు, వ్యవసాయ శాఖ శాస్త్రవేత్తలు, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

కావలి నియోజకవర్గంలో అవినీతి, అరాచకాలకు అడ్డులేదు

- జనంలోకి జనసేన కార్యక్రమంలో సిద్దు మండిపాటు

విశాలాంధ్ర - కావలి: నియోజకవర్గంలో అవినీతి, అరాచకాలకు అడ్డులేదని, అభివృద్ధి లేదని జనసేన నేత సిద్దు మండిపడ్డారు. పట్టణంలోని ఇందిరమ్మ కాలనీలో ఆదివారం రాత్రి జరిగిన జనంలోకి జనసేన కార్యక్రమంలో సిద్దు, తోట శేషయ్య, బెల్లంకొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కావలి నియోజకవర్గంలో అభివృద్ధి లేదని, అవినీతి అరాచకాలు విపరీతంగా పెరిగిపోయాయని, వచ్చే ఎన్నికల్లో నిజాయితీ పరుడు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కి ఒక్క అవకాశం ఇవ్వాలన్నారు. జగన్ మోహన్ రెడ్డి మనకు ఈత కాయ అంత ఇచ్చి, తాటికాయ అంత వసూలు చేస్తున్నారని, ఇది ప్రజలు గమనించి వచ్చే ఎన్నికల్లో వైసీపీ పార్టీని తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. ఆర్టీసి డ్రైవర్ పై దాడి చేసిన వారు జనసేన పార్టీకి ఎలాంటి సంబందాలు లేకపోయినా చిత్రీకరించే ప్రయత్నం చాలా హాస్యాస్పదంగా ఉందన్నారు. ఎమ్మెల్యే రౌడీలుగా చెబుతున్న వారికి జనసేనలో సభ్యత్వం ఉందని నిరూపించాలని, లేదంటే రాజీనామా చేస్తావా అంటూ సవాల్ విసిరారు. తాడేపల్లి వైసీపీ కేంద్రకార్యాలయంలో ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి అన్నీ అబద్ధాలే చెప్పి మభ్యపెట్టే ప్రయత్నం చేశారన్నారు. ఆర్టీసి డ్రైవర్ పై దాడి చేసిన రౌడీమూకలు కావలిలో ఏ పార్టీ జెండా కింద ఉన్నారో కావలి పట్టణ ప్రజలందరికీ తెలుసని, వాళ్ళు అధికార పార్టీ కి చెందిన వారే అని పబ్లిక్గా చెప్పుకుంటున్నారన్నారు. నాలుగున్నర సంవత్సరాలుగా కావలి ప్రజలను మోసం చేస్తున్నారని, ఇంకా మోసం చేయాలని చూస్తే ఎవరూ నమ్మే స్థితిలో లేరన్నారు. నాలుగున్నర సంవత్సరాలుగా దళితులపై, మహిళలపై, విలేకరులపై దాడులు జరుగుతుంటే ఎమ్మెల్యే ఎందుకు స్పందించలేదన్నారు. దాడి చేసిన వారిని నీ వెంట ఎలా తిప్పుకున్నావని సిద్దు ప్రశ్నించారు. 2024 లో ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డిని ప్రజలు ఓడించేందుకు సిద్ధంగా ఉన్నారని, ఓటమి భయంతోనే ఎమ్మెల్యే పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన బోగోలు మండల ప్రధాన కార్యదర్శి ఆలూరి చంటి, విద్యార్థి నాయకులు విజయ్, మనోజ్, చిన్నా,విష్ణు, సాయి, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రాధాన్యత కార్యక్రమాల లక్ష్యాల సాధనకు కృషి చేయాలి

నెల్లూరు, అక్టోబర్ 30 : ప్రభుత్వ ప్రాధాన్యత కార్య క్రమాల లక్ష్యాల సాధనకు ఆయా శాఖల అధికారులు ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకుని ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ ఎం హరి నారాయణన్ ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టర్ వారి ఛాంబర్ లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ కేఎస్ జవహర్ రెడ్డి ప్రతి వారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల పురోగతిపై నిర్దేశిస్తున్న లక్ష్యాల సాధనకు చేపట్టాల్సిన కార్యాచరణపై కలెక్టర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాధాన్యతా కార్యక్రమాలపై శాఖల వారీగా విభాగాధిపతులు రెండు వారాల ప్రణాళిక రూపొందించుకుని లక్ష్యాలను చేరుకునేందుకు కృషి చేయాలన్నారు. ఫలితంగా క్షేత్రస్థాయిలో మంచి పురోగతి కనిపిస్తుందన్నారు. సి ఎస్ వీడియో కాన్ఫరెన్స్ కు ముందుగానే అజెండాలో తెలిపిన అంశాలపై ఖచ్చితమైన గణాంకాలను ఉన్నతాధికారులకు తెలియజేయాలని, పొరపాట్లు లేకుండా పకడ్బందీగా నోట్స్ సిద్ధం చేసుకోవాలన్నారు. ప్రధానంగా అసైన్మెంట్ భూముల పంపిణీ, గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో, జగనన్న ఆరోగ్య సురక్ష, ఆరోగ్యశ్రీపై అవగాహన, యాప్ డౌన్లోడింగ్, ఆరోగ్యశ్రీ రెఫరల్ ఆసుపత్రులకు రోగులను పంపి మెరుగైన చికిత్స అందించడం, జగనన్న సంపూర్ణ పోషణ, బాల్య వివాహాలు, వాలంటీర్ల పోస్టుల భర్తీ, జగనన్న చెబుదాం అర్జీల పరిష్కారం, గ్రామ సచివాలయాలు, ఆర్బికేలు, వైయస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ ల భవన నిర్మాణాల పూర్తి, జగనన్న ఇళ్ల నిర్మాణాల్లో స్టేజ్ కన్వర్షన్, ఇళ్లను పూర్తి చేయడం, జగనన్న శాశ్వత భూ హక్కు భూ రక్ష మొదలైన ప్రభుత్వ ప్రాధాన్యతా కార్యక్రమాలకు సంబంధించి లక్ష్యాలను అందుకునేందుకు పక్కా ప్రణాళికతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్, డి ఆర్ డి ఏ, డ్వామా, హౌసింగ్ పీడీలు సాంబశివారెడ్డి, వెంకట్రావు, నాగరాజు, డిఎం అండ్ హెచ్ ఓ పెంచలయ్య, జడ్పీ సీఈవో చిరంజీవి, జిల్లా వ్యవసాయ అధికారి సుధాకర్ రాజు, సిపిఓ రాజు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ప్రసాద్, సర్వే ల్యాండ్ రికార్డుల ఏడి హనుమాన్ ప్రసాద్, ఇండస్ట్రీస్ జిఎం సుధాకర్, డి ఎల్ పి ఓ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

అర్జీలను సత్వరం పరిష్కరించాలి- కలెక్టర్ హరి నారాయణన్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో పలు సమస్యలపై ప్రజలు అందించే అర్జీలను జాప్యం లేకుండా సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ ఎం హరి నారాయణన్ అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్, డిఆర్ఓ లవన్నతో కలిసి కలెక్టర్ జగనన్నకి చెబుదాం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన ప్రజలు అందించిన అర్జీలను కలెక్టర్ స్వీకరించారు. నిర్దేశిత గడువులోగా అర్జీలను పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సంజన సింహ, డి ఆర్ డి ఏ, మెప్మా, హౌసింగ్ పీడీలు సాంబశివారెడ్డి, రవీంద్ర, నాగరాజు, సర్వే రికార్డులు ఏడి హనుమాన్ ప్రసాద్, డీఈవో గంగాభవాని, ఇరిగేషన్ ఎస్ ఈ కృష్ణమోహన్, బీసీ వెల్ఫేర్, సోషల్ వెల్ఫేర్ అధికారులు వెంకటయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

త్వరలో ఐఏబి సమావేశం : జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో రైతుల అభ్యర్థన మేరకు నీటి విడుదలపై నిర్ణయం తీసుకోవడానికి త్వరలో సాగునీటి సలహా మండలి సమావేశాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం. హరి నారాయణన్ రైతులకు తెలిపారు. సోమవారం నెల్లూరు కలెక్టరేట్లో నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో పంట పొలాలకు సాగునీరు అందించాలని రైతుల సంక్షేమ సమితి ఆధ్వర్యంలో కలెక్టర్కు వినతి పత్రం అందించారు. ఈ మేరకు స్పందించిన కలెక్టర్ తాగునీటి అవసరాలు, ప్రస్తుత వర్షాభావ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని సాగునీటి సలహా మండలి సముచిత నిర్ణయం తీసుకుంటుందని రైతులకు చెప్పారు.ఒక సమగ్ర నివేదిక తయారు చేసి సాగునీటి సలహా మండలి ముందు ఉంచాలని ఇరిగేషన్ ఎస్ఇ కృష్ణమోహన్ ను కలెక్టర్ ఆదేశించారు. ఇరిగేషన్ ఎస్ఇ కృష్ణమోహన్ మాట్లాడుతూ అధికారులు, ప్రజా ప్రతినిధులతో చర్చించి వీలైనంత త్వరలో సాగునీటి సలహా మండలి సమావేశం ఏర్పాటు చేస్తామని, అంతవరకు రైతులు నారుమడులు వేయవద్దని విజ్ఞప్తి చేశారు.

జాతీయ పోటీలకు వెళ్తున్న విద్యార్థులను అభినందించిన కమిషనర్



విశాలాంధ్ర, నెల్లూరు కార్పొరేషన్ :37 వ జాతీయ స్థాయి స్పై మార్షల్ ఆర్ట్స్ పోటీలకు రాష్ట్రం నుండి ఎంపికైన 16 మంది విద్యార్థులను నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ అభినందించారు. నగర పాలక సంస్థ కార్యాలయం ప్రాంగణంలో విద్యార్థులను కమిషనర్ సోమవారం కలుసుకుని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఈనెల 1 వ తేదీ నుంచి స్థానిక ఏ.సి.సుబ్బారెడ్డి ఇండోర్ స్టేడియంలో విద్యార్థులంతా శిక్షణ పొందారని, గోవాలో నవంబర్ 6 నుండి 8వ తేదీ వరకు జరిగే 37 వ జాతీయ స్పై మార్షల్ పోటీలకు రాష్ట్రం నుండి 16 మంది క్రీడాకారులు ఎంపికయ్యారని వెల్లడించారు. మార్షల్ ఆర్ట్స్ పోటీలలో జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబర్చి క్రీడల్లో ఉన్నత స్థానాలకు ఎదగాలని విద్యార్థులను కమిషనర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు సంధ్య రాణి, శమిత, వెంకట లక్ష్మీ, చాందిని, సత్య శ్రీ దేవి, కామేశ్వరి, కుసుమ శ్రీ, అబిదా సుల్తానా, ప్రవీణ్, జీలన్ బాషా, నీలాంజిని ప్రసాద్, మహమ్మద్ ఆఫన్, గోపి రాము, జయంత్, మహమ్మద్ ముషాహిద్, శ్రీనివాసులు, ఆంధ్రప్రదేశ్ స్పై మార్షల్ ఆర్ట్స్ చైర్మన్ ఇస్మాయిల్, రాష్ట్ర ముఖ్య కార్యదర్శి ఇబ్రహీం పాల్గొన్నారు.

సాయిపేట సచివాలయానికి కంచనాటిన గ్రామస్తులు



విశాలాంధ్ర- కొండాపురం : మండలంలోని సాయి ఎట సచివాలయం రైతు భరోసా కేంద్రాలకు గ్రామస్తులు కంచ నాటారు. ప్రస్తుతం సచివాలయం రైతు భరోసా కేంద్రం నిర్మించి ఉన్న ప్రాంతం ఒకప్పటి బీసీ కాలనీకి సంబంధించింది. ఇక్కడ సుమారు 200 కుటుంబాలకు ఇళ్ల స్థలాలు ఉన్నాయి. అయితే ప్రస్తుతం వారు కొత్తగా ఏర్పాటు చేసుకున్న బీసీ కాలనీలో ఇల్లు నిర్మించుకొని నివాసం ఉంటున్నారు. కొన్నేళ్లుగా ఈ ప్రాంతం చెట్లు నిండి ఉండేది సుమారు రెండు ఎకరాలు ఉన్న ఈ స్థలంలో ఇటువంటి నిర్మాణాలు ఉండేవి కాదు .ఒక చర్చి మాత్రమే ఇక్కడ ఉండేది. అయితే వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇక్కడ చెట్లను పీకించి రైతు భరోసా కేంద్రం, సచివాలయాన్ని నిర్మించారు. నాలుగేళ్లు ఎవరు అభ్యంతరాలు తెలుపలేదు. అయితే ఆదివారం రోజు స్థలానికి సంబంధించిన కొందరు వచ్చి తమను సచివాలయం కానీ రైతు భరోసా కేంద్రం గాని నిర్మించుకునేందుకు ఎవరు అనుమతులు అడగలేదని మాకు ఎటువంటి భూమికి సంబంధించిన నష్టపరిహారం చెల్లించలేదని అందుకే నా స్థలం వరకు కంచనాటుతున్నామంటూ తెలిపారు. ఈ క్రమంలో వారికి సంబంధించిన స్థలం వరకు వి రమణమ్మ అనే మహిళతో పాటు మరి కొంతమంద కంచి నాటేశారు. ఈ విషయంపై పిఆర్ ఏఈ శ్రీనివాసులు ఎంపీడీవో బ్రహ్మయ్యను వివరణ కోరగా అదేం పెద్ద సమస్య కాదని పోలీసులకు చెప్పాం తీసేస్తారని చెప్పటం గమనార్హం. అయితే తమ అనుమతి లేకుండా తమ స్థలాలలో భవనాలను నిర్మించే హక్కు ఎవరు ఇచ్చారని తమ పేర్లు చెప్పి ప్రభుత్వం వద్ద నుండి పెద్ద ఎత్తున స్థల సేకరణకు డబ్బులు వసూలు చేశారని మాకు సమాచారం ఉందని బీసీ కాలనీవాసులు అంటున్నారు ఏది ఏమైనా మా అనుమతులు లేకుండా భవన నిర్మాణాలు ఏర్పాటు చేయడం తప్పని మాకు న్యాయం జరగకపోతే కోర్టు న్యాచురల్ ఇస్తామని అంటున్నారు.

ఉదయగిరిలో బస్సుయాత్రలో విజయసాయి రెడ్డికి చేదు అనుభవం



విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:బడుగు బలహీన వర్గాలకు వైసిపి ప్రభుత్వం అన్ని రంగాల్లో సమన్యాయం చేసిందని, ఆ కుటుంబాలకు మంత్రి పదవుల్లో, నామినేటెడ్ పదవుల్లో పెద్ద పీట వేసిన విషయం రాష్ట్రంలోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ లకు తెలియజేసేలా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సామాజిక సాధికార బస్సుయాత్ర ఉదయగిరి నియోజకవర్గంలోకి ప్రవేశించి ఉదయగిరిలో భారీ సభ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి నెల్లూరు జిల్లాలోని రాజకీయ ఉద్దండులు, డిప్యూటీ సీఎంలు, మాజీ మంత్రులు ,ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.సభాస్థలి పై ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలో నాయకుల అందరి ఫోటోలు ఉన్నవిఅని, నెల్లూరు ప్రకాశం, బాపట్ల ల కోఆర్డినేటర్ వైసిపి సీనియర్ నాయకులు విజయసాయిరెడ్డి ఫోటో లేకపోవడం ఆశ్చర్యం కలిగించిందని పలువురు నియోజకవర్గ ప్రజలు చర్చించుకోవడం జరిగింది.

పురందేశ్వరి ని విమర్శించే స్థాయి నీది కాదు



విశాలాంధ్ర - కావలి : భారతీయ జనతాపార్టీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ని విమర్శించే స్థాయి నీది కాదని భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కంచర్ల మురళీకృష్ణ నాయుడు విజయసాయి రెడ్డికి చురకలు అంటించారు. సోమవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవితం అంతా అక్రమ, అనైతిక మార్గంలో నడిచే విజయసాయిరెడ్డికి మా రాష్ట్ర భాజపా అధ్యక్షురాలు పురందేశ్వరిని విమర్శించే అర్హత లేదన్నారు. మద్యం కుంభకోణంలో వచ్చిన ఆరోపణలకు బహిరంగ చర్చకు మేము సిద్ధం అని, మీరూ, మీ నాయకుడు సిద్ధమా? అని ప్రశ్నించారు. అధికారంతో అక్రమ మద్యం సొమ్ముతో వచ్చిన మత్తు తలకెక్కి మాట్లాడుతున్న విజయసాయిరెడ్డి నోరు అదుపులో పెట్టుకోవాలన్నారు. పురందేశ్వరి మీద మాట్లాడిన మాటలు వెనక్కి తీసుకుని బహిరంగ క్షమాపణ చెప్పాలన్నారు. ఏ2 గా 16 నెలలు జైల్లో ఉన్నావని, కాని నీలో మార్పు రాలేదన్నారు. లిక్కర్ స్కాం ను అడ్డంపెట్టుకుని అవినీతి కుంభకోణాన్ని పురందేశ్వరి అన్ని ఆధారాలతో బయటపెట్టారన్నారు.